తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | బుధవారం 11 డిసెంబర్ 2024



## విద్యార్థులకు పోషక ఆహారం ఎంతో ముఖ్యం

### జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ప్రియాంక



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేందుకు ప్రేరణ, పోషక ఆహారం ఎంతో ముఖ్యమని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా. యం. ప్రియాంక అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండలం మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా. యం. ప్రియాంక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జెడ్పీ హెచ్ ఎస్ మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లాసులు నిర్వహించామన్నారు. విద్యార్థులకు ఎస్.ఎస్.సి. పరీక్షల్లో విజయం సాధించడానికి పాటించాల్సిన పద్ధతులు, మెలుకువలు వివరించారు. విద్యార్థులకు ఆశక్తిని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తు గురించి స్పష్టతనిచ్చేలా ఉపన్యాసం అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల వంట గదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించి, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. భోజనాలు వండటానికి ముందే ప్రతిరోజు సరుకుల నాణ్యతను పరిశీలించుకుని వంటకాలు చేపట్టాలన్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సూచనలు అందించారు. వంటగది పరిశుభ్రతపే ప్రత్యేక శ్రద్ధ అవసరమని, విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి స్వచ్ఛతకు ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిందిగా పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ నర్సింహులు, ఎం.ఈ.ఓ నల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో కలెక్టర్ బస

### విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం • పిల్లలు నిద్రించే డార్మిటరీ పరిశీలన



**తెలకపల్లి (జనంసాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. సాయంత్రం స్నాక్స్‌లో భాగంగా అటుకులు రాగి మాల్ట్ అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిద్రించే డార్మిటరిని , పరిశీలించారు. ఉపాధ్యాయులను విద్యార్థులకు అందిస్తున్న బోధన గురించి, వంట చేసే సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల ఎడల ప్రత్యేక శ్రద్ధతో చదివించాలని, విద్యార్థులు కలిగే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల కోసం 2,366 పోలింగ్ కేంద్రాలు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 10 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో 2,366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 260 గ్రామ పంచాయతీలలోని 2,366 వార్డులకు గాను, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 2,366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 200 లోపల ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 1,700 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 652 ఉన్నాయని, 401 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 14 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. తదుపరి డిసెంబర్ 12వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10(జనం సాక్షి ):** దివ్యాంగులకు వారి వైకల్యాలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక వైద్య నిపుణులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు ఫీజియోథెరపీ చికిత్సలు ద్వారా పకడ్బందీగా చర్యలు చేపడతామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా జరిగిన దివ్యాంగులు, ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, డి డబ్ల్యు ఓ హైమావతి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిర, ఆర్టీసీ డిఎం సురేఖ, ఎల్ డి ఎం నరసింహమూర్తి తో కలసి కలెక్టర్ స్వయంగా వారి దగ్గరికి వెళ్లి దివ్యాంగులు, సమస్యలను వింటూ డిఆర్డిఏ పిడి నోట్ చేసుకుంటూ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి విశేష స్పందన లభించిందని జిల్లాలో ఉన్న దివ్యాంగుల అందరూ విచ్చేసి వారి గోడు వెళ్లబుచ్చుకున్నారని ఈరోజు వివిధ సమస్యలపై 65 దరఖాస్తుల స్వీకరించిన జరిగిందని తెలిపారు. దివ్యాంగులు అధైర్య పడవద్దు పాలన యంత్రాంగం అండగా ఉంది మానవతా దృక్పథంతో మీ సమస్యలను పరిష్కరించడానికి మేమున్నామని భరోసా కల్పించారు. దివ్యాంగులు ఎవరూ కూడా కార్యాలయాల చుట్టూ తిరగవద్దని మీ సమస్యలను పరిష్కరించి మీ మొబైల్ నెంబర్ ఆధారంగా చరవాణి కి సమాచారం తెలపడం జరుగుతుందని అన్నారు, ట్రై సైకిల్ కావాలని కొందరు, ఉపాధి కొరకు కొందరు, సదరం సర్టిఫికెట్ మంజూరు కొరకు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రతి నెలలో రెండో మంగళవారం దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి ఉంటుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, డి ఆర్ డి ఏ, సంక్షేమ శాఖ కార్యాలయసిబ్బంది జిల్లాలోని దివ్యాంగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** గత కొన్ని రోజులు క్రితం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బిఈడి కళాశాల ను సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆయన విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోగా కళాశాల లో తాగునీటి సమస్య ఉందని, చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి, కళాశాలలో కనీస మౌళిక సదుపాయాలు అన్ని కల్పిస్తానని విద్యార్థులకు హామి ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ సహకారంతో కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్ పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ బిఇడి కళాశాల ఆవరణలో విద్యార్థి, విద్యార్థినులకు నీటి కొరతను తీర్చేందుకు మంగళవారం కొత్త బోర్ ను వేయించారు. విజయవంతంగా బోరు పడడంతో బిఇడీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్ లకు విద్యార్థులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పండుగ సాయన్న 134వ వర్ధంతి



**పెద్ద కొత్తపల్లి, డిసెంబర్ 10(జనంసాక్షి):** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పండుగ సాయన్న 134 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి వద్ద పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు గడ్డి కోపుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు ఆంజనేయులు,సహాయ కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న పాలమూరు జిల్లాలో పుట్టి ఆ నాటి సమాజంలో పెత్తందార్ల చేతిలో నలిగి పోతున్న పేద, బడుగు బలహీన వర్గాలకోసం వారి అభ్యున్నతికోసం పోరాటం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన చేసిన సేవలను కొనియాడారు. పండుగ సాయన్న లాంటి మహోన్నత వ్యక్తి తెనుగు ముదిరాజు కులంలో పుట్టడం అందరు గర్వించదగ్గ విషయమని అన్నారు. పండుగ సాయన్న ఆశయాలను నేటితరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మత్స్య సహకార సంఘం తాలుక ఉపాధ్యక్షులు పస్పుల మల్లయ్య మాజీ వైస్ ఎంపిపి గువ్వల రాములు, సాతాపూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కోల్ల సత్యనారాయణ, పెద్దకొత్తపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అధ్యక్షులు పి రామస్వామి, నాయకులు రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**మఖ్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులో చెప్పిన విధంగా నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి అని ఊట్కూర్ మండల తెలంగాణ ఉద్యమ అవార్డు గ్రహీత హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇవ్వాలని కోరారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమ నాయకులను గుర్తించి వారికి స్వాతంత్ర సమరయోధుల మాదిరిగా పింఛను ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి దశాబ్దాలు గడిచినా తెలంగాణ కోసం జైలుకు వెళ్లిన, కేసులలో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఉద్యమ నాయకులకు తెలంగాణ ఫలాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యమ నాయకులకు ప్రభుత్వ పథకాల ద్వారా న్యాయం చేయాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



•బిఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మాగనూర్ డిసెంబర్ 10 (జనం సాక్షి):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మాగనూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరు అయిన అంబులెన్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య రంగానికి ప్రాధాన్యత ఇచ్చి పెద్దపీట వేసిందనిఅన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలన్న ఉద్దేశ్యం తో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వై ఎస్.రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ సేవలు తీసుకువచ్చారని అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని కొనసాగిస్తూ విస్తృత పరుస్తున్నారనీ అన్నారు. అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రహ్మతుద్దీన్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శైలజ, డాక్టర్లు సాయిరాం, గౌతమ్ రెడ్డి, నాగజ్యోతి, తేజస్వని, ఎమ్ ఎల్ హెచ్ పీ లు సంతోషమ్మ, శృతి రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు యాదమ్మ, వెంకటేష్ గౌడ్, ఫార్మసిస్ట్ మున్వర్, ఏఎన్ఎంలు సుధారాణి ,గిరిజ, శారద, లక్ష్మీదేవి, సత్యనారాయణమ్మ, అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్ధాంతం విచారకరం

- ఏ రూపంలో ఉన్నా అందరం ఆదరించాల్సిందే
- డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణుర్ధన్ రెడ్డి

**వనపర్తి,డిసెంబర్10(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్దాంతం జరుగుతుండడం విచారకరమని ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళపాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని, ఉద్యమ సమయంలో రూపొందించిన విగ్రహమే నిజమైనదని వివాదాస్పదం చేయడం రాజకీయ పార్టీలకు తగదని హితవు పలికారు ,తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు అద్దంలా రాష్ట్ర సెక్రటేరియట్ ఎదుట విగ్రహాన్ని ప్రతిష్టించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనమని విష్ణువర్ధన్ రెడ్డి కొనియాడారు. సోనియాగాంధీ దయా దాక్షిణ్యాలపైనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసి కూడా తానిచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ఆ మహా తల్లి తెలంగాణను ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయడానికి సీఎం కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతాంగం సంక్షేమానికి అన్ని చర్యలు చేపట్టడం ఆదర్శనీయం అన్నారు. కేవలం ఐదు నెలల వ్యవధిలో రూ.20 వేల కోట్లకు పైగా పంట రుణాలను మాఫీ చేయడం దేశ చరిత్రలోనే సాహసోపేత నిర్ణయం అన్నారు. సంక్రాంత్రి పండుగ నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ను రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు రైతుపక్షపాతిగా కొనసాగుతున్నదని, అందుకు ప్రజల అండదండలు మెండుగా ఉన్నాయని డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని పెంచుతాయి

•ఏ ఎం సి. చైర్మన్ సదాశివరెడ్డి.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** క్రీడలు మానసిక,శారీరక దృడ త్వాన్ని పెంచుతాయని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదాశివ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,ఎంపీడీఓ సుదర్శన్,ఎం ఈ ఓ. బాలాజీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. కోటకొండ గ్రామంలో మండలస్థాయి క్రీడలు నిర్వహించడం ఎంతో ఆనందదాయమన్నారు. క్రీడల్లో ఓటములు గెలుపులు సహజంగా తీసుకోవాలని క్రీడాకారులను సూచించారు. కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఉన్నారని. ఆ స్థాయిలో కోటకొండ గ్రామాన్ని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడల్లో5 రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి. కోటకొండ మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన రావు. స్కూల్ హెడ్మాస్టర్ సునీత. వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ శరణప్ప. పి టి మాస్టర్లు రమణ.ఎస్ జి ఎస్ కార్యదర్శి నర్సింలు శ్రీధర్. కొట్టకొండ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి మహేష్. వైద్య బృందం. గ్రామ బిల్ కలెక్టర్ నరసింహా .డాక్టర్ ప్రతిభ భారతి. డాక్టర్. మంజూర్ అహ్మద్. డాక్టర్ శృతి. డాక్టర్ నవ్య దీప్తి. ఏఎన్ఎం ముస్కాన్ వైద్య బృందం పాల్గొన్నారు.

## మాగనూర్ ఎం ఈ ఓ సస్పెన్షన్ ఎత్తివేత..

**మాగనూర్ డిసెంబర్ 10 (జనం సాక్షి):** మాగనూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఘటనకు ఎం ఈ ఓ మురళీధర్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని బాధ్యుడిని చేస్తూ ఆయనను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

విచారణ అనంతరం సస్పెన్షన్ ఎత్తి వేసి తిరిగి మురళీధర్ రెడ్డి మగనూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తూ స్కూల్. ఎడ్యుకేషన్ రీజనల్ డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

అయితే ఎం ఈ ఓ తో పాటు ఉపాధ్యాయుడు బాబుల్ రెడ్డిని సైతం అప్పట్లో సస్పెండ్ చేశారు. ఎం ఈ ఓ సస్పెన్షన్ ఎత్తివేసిన అధికారులు ఉపాధ్యాయుని సస్పెన్షన్ ఎత్తివేయక పోవడం విశేషం..

# గ్రామ కంఠం భూములను ఆక్రమిస్తున్న కాంగ్రెస్ బీజేపీ నాయకులు



- గ్రామ కంఠం భూములు ఆక్రమిస్తుంటే అదికారులకు సోయి లేదా?
- అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పంచాయతి అధికారులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ధన్వాడ గ్రామంలో అధికార కాంగ్రెస్ మరియు బీజేపీ నాయకులు గ్రామ కంఠం భూముల కబ్జాలకు పాల్పడుతున్నాడని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ దన్వాడ ఎంపీడీవోకి పిర్యాదు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో అక్రమంగా ఆక్రమించి నిర్మించిన గోడలను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో విచ్చలవిడిగా గ్రామ కంఠం భూములను కాంగ్రెస్,బీజేపీ నాయకులు కబ్జాలు చేస్తుంటే పంచాయతీ అధికారులు మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పదుల సంఖ్యలో పిర్యాదులు చేసినా కనీసం అధికారులకు సోయి లేదన్నారు. లక్షల విలువైన భూములను బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

తక్షణమే ఆక్రమణ ధారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కోశాధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ నాయకులు గౌతం, అజయ్ కుమార్,శ్రీకాంత్ ముదిరాజ్, రాము,యువకమండలి నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు

## అదనపు ఎస్పీని అభినందించిన ఎస్పి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట అడిషనల్ ఎస్పీ ఎం.డి. రియాజ్ విజయం సాధించదంతో మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను కలిశారు. ఎస్పీ అదనపు ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి నేషనల్ లెవెల్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడ వల్ల తెలంగాణ రాష్ట్రానికి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడం ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా అభినందించారు.

# ఈనెల 15,16 లో గ్రూప్ 2 పరీక్షలు

• జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 జనం సాక్షి. టీజీపీఎస్సీ గ్రూప్ - 2 పరీక్షలు నెల 15,16 తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -2 పరీక్షలను రెండు రోజుల పాటు నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు ఉ. 08:30 నుండి 9.30 గంటలకు, మధ్యాహ్నం 2:00 నుండి 2.30 గంటలకు చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ, డిసెంబర్ 16న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు.

ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9,610 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుండి తమ హాల్ టికెట్లను ఈ నెల 9వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమతించడం జరగదని తెలియజేశారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డుతో పరీక్ష కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

# మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు డిసెంబర్ 10 (జనం సాక్షి):** పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామములో వివిధ కారణాలతో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు బి.ఆర్.ఎస్ పార్టీ జీవితభీమా చెక్కులు మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలకు అందించారు. మొదట బూరమోని.శేఖర్ రోడ్డు ప్రమాదంలోమరణించారు. ఆయన భార్య జ్యోతికి 2లక్షలు కేశపాగ.బొజ్జన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు ఆయన భార్య గోపలమ్మకి 2లక్షలు అదేవిధంగా బూడిదపాడుకు చెందిన గూడెం.రాముడు విద్యుత్తు షాక్ వల్ల మరణించారు.ఆయన తండ్రి గోకారికి 2లక్షల రూపాయల భీమా చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, కె.సి.ఆర్ కార్యకర్తల సంక్షేమం కోసం ముందుచూపుతో రైతులు భీమా,కార్యకర్తలకు జీవితభీమా ఏర్పాటు చేశారని కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి పెద్దకొడుకువల్లె అండగా నిలిచారని అన్నారు. బూడిదపాడు లో న్యాయవాది కిషోర్ కుమార్ రెడ్డి,నరసింహ రెడ్డి తదితరులు గౌరవ నిరంజన్ రెడ్డి గారిని సన్మానించారు. కొత్త సూగూర్ గ్రామములో బి.ఆర్.ఎస్ సీనియర్ కార్యకర్త జూదం. రాజు ఇటీవల మరణించారు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తాను అండగా ఉంటానని పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గొర్రెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, మాజీ జెడ్పిటిసిపద్మ వెంకటేష్, కర్రెస్వామి,వనం.రాములు, కృష్ణా రెడ్డి,దేవేందర్ రెడ్డి, వేణు రెడ్డి, ఎల్లా రెడ్డి, పాతపల్లి. గోవిందు, కిషోర్ కుమార్ రెడ్డి, వడ్డే.రమేష్, జూదం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాదిరాజ మఠం పీఠాదిపతులకు ఘన స్వాగతం



**నారాయణపేట జిల్లా బ్యూరో.(జనం సాక్షి):** కర్నాటక రాష్ట్రం సోండె (స్వాది) వాదిరాజ మఠం పీఠాది ప్రతి శ్రీ విశ్వవల్లభ తీర్థ స్వాముల వారికి మండలంలోని బోయిన్ పల్లి కొల్లంపల్లి, సింగారం, జాజాపూర్ గ్రా మాల్లో మంగళవారం ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా స్వామివారు బోయిన్పల్లి ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు సింగారం చింతల రాయుడికి హారతినిచ్చి పూజలు చేశారు. కొల్లంపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి భక్తులు పాదపూజలు చేశారు.

ఆయా కార్య క్రమాల్లో భరతేజ్, వెంకటేశ్వర్రావు, మాజీ సర్పంచ్ త్రివిక్రమరావు, కొప్రేశాచారి, జయతీర్థాచారి, కొల్లంపల్లి రామారావు, కొల్లూర్ శేషుం తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బిజినేపల్లి. డిసెంబర్. 10.(జనం సాక్షి) :**

అయ్యప్ప స్వాముల ఫ్లెక్సీ నీ చింపి చేసిన వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ మత పెద్ద షఫీ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండల కేంద్రంలో ముస్లిం మత పెద్దలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల కేంద్రంలో జరిగినటువంటి అయ్యప్ప స్వాములు ఫ్లెక్సీల చించివేతల గురించి మండల కేంద్రంలో మైనార్టీ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు బాధ్యులు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వ్యక్తికి ముస్లిం మతానికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ముస్లింలు. హిందువులు అన్నదమ్ముల గా ఉన్నామని అలాంటి తరుణంలో ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు



మహబూబ్. అజీమ్. ఖాదర్ . అయ్యాసుద్దీన్. ఖాదర్ పాష్. అజీజ్. పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఎంజిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి



• సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.కే గీత

**బిజినేపల్లి. డిసెంబర్. 10.(జనం సాక్షి) :** అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14, 15 తేదీల్లో జరిగే నాగర్ కర్నూల్ సిపిఎం జిల్లా మూడవ మహాసభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని జరిగిన శాఖ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్పోస్టర్లు విడుదల చేశారు అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు రెక్కాడితే గానే డొక్కాడని కష్టజీవులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలనుమహాసభల్లో చర్చించి భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహించే దానికోసం రూపకల్పన చేసుకుంటామని ఆమె తెలిపారు. సిపిఎం జిల్లా మూడో మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు , ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , హాజరవుతున్నారని తెలిపారు. గత మూడేళ్ల కాలంలో ఈ జిల్లాల్లో చేసిన ఉద్యమాలు పోరాటాలు సమీక్ష చేసుకుని భవిష్యత్తు మూడేళ్ల కాలం చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించి కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య శాఖ కార్యదర్శి శేఖర్. హనుమంతు. శుభాకర్ .మహమ్మద్ .డి మల్లేష్ . వేణు. కృష్ణ పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ పనులు పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ బేన్ షాలం



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ధరణిలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం ఆదేశించారు.మంగళవారం విసి హాల్లో తాసిల్దార్లతో ఫారం 6, 7, 8 పెండింగ్ పై ధరణి పై సమీక్షించారు. 6, 7,8 ఫారాలపై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేయాలన్నారు. ధరణిపై ఏ సమస్యలు ఉన్నాయని తాసిల్దార్లను అడిగారు.

డాటా కరెక్షన్, మిస్సింగ్, సర్వే నంబర్లు ల్యాండ్ సీలింగ్ ఎలా చేస్తున్నారని అడిగారు.మ్యూటేషన్, సక్సేషన్ పై ఆర్ టీసి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ తాసిల్దారులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి



• ముదిరాజ్ కులస్తుల అభిమాన నాయకుడు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** పండుగ సాయన్న వర్ధంతిని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు

నారాయణపేట జిల్లా కేంద్రంలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ కులస్తులు నేడు పండుగ సాయన్న వర్ధంతిని సత్యనారాయణ కమాన్ దగ్గర పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు జిల్లా ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు అర్పించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సరఫ్ నాగరాజ్ మాట్లాడుతూ ముదిరాజులందరూ ఏకతాటిపై నిలబడి రాజకీయంగా ఐక్యం కావాలని దీనికోసం జిల్లా ముదిరాజ్ సంఘం ముందుంటుందని అన్నారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ సంక్షాపురం మల్లేష్ పండుగ సాయన్న విగ్ర ప్రతిష్టాపనకై 51000 ప్రకటించారు మరియు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొంగెరి హనుమంతు 10000 ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, మాజీ అధ్యక్షులు గురు మేస్త్రి, కౌన్సిలర్ కార్తీక్, వెంకటేష్ బసపురం ,కాకర్ల భీమయ్య, పాండు పళ్ళ, శంకర్ పేరపల్ల తదితరులు పాల్గొన్నారు

## ఆదిశిలా క్షేత్రంలో ద్వజారోహణం



**మల్దకల్ డిసెంబర్ 10(జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవ స్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరుగు తున్నాయి. బ్రహ్మోత్సవాలకు సర్వదేవతలను ఆహ్వానించే విధంగా గరుడ ధ్వజ ఆరోహణం చేసి దేవతలను ఆహ్వానిస్తారు. ఈ పర్వదినం సందర్భంగా సంతానం లేని వారికి గరుడ ప్రసాదం అందజేస్తే సంతానం అవుతుందని ఒక నమ్మకం. దీంతో అనేకమంది మహిళలు సంతాన ప్రాప్తి కొరకు ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మదుసునాచార్యులు రమేషాచార్యులు, రవి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



- సిఐ చంద్ర శేఖర్

**మక్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మక్తల్ సర్కిల్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల సాక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని అన్నారు. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ తెలిపారు.

## ఖిల్లాలో మండల ఆటల పోటీలను ప్రారంభించిన



**జాడ్, పి, సి, ఈ, ఓ, యాదయ్య,**

**ఖిల్లా ఘనపురం 10 ( జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక మిని స్టేడియం క్రీడా ప్రాంగణంలో పాఠశాల మండల స్థాయి క్రీడలను మంగళవారం జాడ్,పి,సి,ఈ, ఓ, యాదయ్య ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు, ఈ ఆటల పోటీలకు మండల పరిధిలోని సోలిపూర్ పాఠశాల విద్యార్థులు ,మానాజీపేట ,అప్పారెడ్డి పల్లి ,మామిడి మాడ, అన్ని పాఠశాల ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు, ,కబడ్డీ,కో ,కో,లలో తమ ప్రతిభాలను కనబర్చారు మండల స్థాయి ఆటల అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి క్రీడలకు పంపిస్తామని మండల ప్రతేక అధికారి సుధీర్ రెడ్డి అన్నారు,ఈ కార్యక్రమం లో ఎం,పీ,డీ,ఓ, వెంకటాచారి ఎం ఈ, ఓ, జయశంకర్ స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కాళిదాసు, మామిడిమాడ ప్రధానోపాధ్యాయులు చెన్నప్ప, పి, ఈ, టి,లు మన్నెం, దేవేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ చిహ్నాం మన తెలంగాణ విగ్రహం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, భారాస జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి నాయకత్వం లో పట్టణ పార్టీ అధ్యక్షులు విజయ్ సాగర్ మరియు మండల పార్టీ అధ్యక్షులు వేపూర్ రాములు నేతృత్వములో జరిగిని విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వమైన తెలంగాణ తల్లి విగ్రహంలో తలపైన కిరీటాన్ని, ఆభరణాలు, చేతిలో ఉన్న బతుకమ్మను మరియు ఇతర మార్పులు చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ,కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చడాన్ని,



మేమూ పూర్తిగా వ్యతిరేకిస్తు ఖండిస్తున్నామన్నారు. ఈ అపచారాన్ని మన్నించమని తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి వేడుకోవడం జరిగింది.,తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ముఖ్యమంత్రిని,కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం ఎప్పటికి క్షమించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి చెన్నారెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ గురులింగప్ప, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,షేర్నపల్లి రాములు, కన్న జగదీష్, బోయ లక్ష్మణ్, హన్మంత్ రెడ్డి, బుల్లెట్ రాజు, రఘు, రాం రెడ్డి, సురేందర్ రెడ్డి, ఫిరోజ్, అలిషేర్ మరియు పట్టణ, మండల కమిటీ సభ్యులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకశిల పదునెట్టాంబడి మహా పడిపూజ





- 108 కలశాలతో స్వామి వారికి అభిషేకాలు

**బిజినేపల్లి, డిసెంబరు 10.,(జనం సాక్షి):** ఏకశిల పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవంలో అనందగిరి కొండపై అయ్యప్ప నామస్మరణ మారుమ్రోగింది. మండల కేంద్రంలోని ఆనందగిరి కొండపై వెలిసిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం రాత్రి ఏకశిలా పద నెట్టాంబడి మహా పడిపూజ, 108 కలశాలతో స్వామి వారికి అభిషేకాలు అయ్యప్ప మాలధారణ స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వాములు భార్గవ్, తంత్రీ కిట్టు, కుమ్మరి శ్రీను, పులేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణలతో అయ్యప్ప స్వాముల హర హర సుతన స్వామియే శరణం అయ్యప్ప స్వామి అంటూ భక్తి పారవశంతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా సాగాయి. అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి అయ్యప్ప మాలధారణ స్వాములు 108 కలశాలతో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఏకశిలా పదునెట్టాంబడి మహా పడిపూజ నిర్వహించారు. శబరిమల సన్నిదానంలో ఉండే 18 మెట్లకు విశేష ప్రాధాన్యత ఉందని దుష్ట శక్తులను సంహారించడానికి అయ్యప్ప స్వామి నియోగించిన 18 అయుదాలను మెట్లుగా పేర్కొంటారని భార్గవ గురుస్వామి వివరించారు. అలాగే అయ్యప్ప స్వామి విగ్రహా రూపం దాల్చక ము ందు ఆయుధాలను ఒక్కొక్క మెట్టు వద్ద ఉంచారని అన్నారు. స్వామి ఆలయానికి చేరుకోవాలంటే 18 కొండలను దాటాలని అకొండలను ఈ 18 వె ట్లు సూచిస్తాయని పేర్కొన్నారు. పడిపూజకు హాజరైన భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు పులేందర్ రెడ్డి, తుమ్మల సురేందర్, ఇండ్ల శ్రీను, కుమ్మరి శ్రీను, కుమ్మరి నాగరాజు, జయప్రకాశ్, శేఖర్, తుమ్మల వెంకటయ్య, లగిశెట్టి చంటి, మోహన్ రెడ్డి, నరసింహులయ్య, శ్రీశైలం, పూన్యానాయక్, శ్రీనివాసాచారి, ఊర్కొండ రఘుబాబు, భానుప్రకాశ్, గుబ్బ రవి, బాలరాజు, ప్రవీణ్, వేలాదిగా తరలి వచ్చిన భక్తులు తదితరులు ఉన్నారు.

# మతం ముసుగులో అయ్యప్ప స్వాముల ప్లెక్సీల ధ్వంసం



- ధ్వంసం చేసిన దుండగునిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాముల రాస్తారోకో
- సీఐ కనకయ్య హామీతో ధర్నా విరమించిన అయ్యప్ప మాలధారణ స్వాములు
- అయ్యప్ప స్వాములకు సంఘీబావంగా వ్యాపారులు స్వచ్ఛంధం బంద్ పాటింపు

**బిజినేపల్లి, డిసెంబరు 10.(జనం సాక్షి) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మతం ముసుగులో ఓ వ్యక్తి అయ్యప్ప మాలధారణ స్వాములు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి చిత్ర పటం ముద్రించి ఉన్న ప్లెక్సీని సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేసి కాళ్ళతో తొక్కి హిందువుల మా నోభావాలను దెబ్బతీసిన దుండగునిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అయ్యప్ప మాలధారణ స్వాములు, అంజనేయ మాలధారణ స్వావ ఋలు, హిందువాహిని, భజరంగ్ దళ్ తదితర సంఘాల సభ్యులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా పలువురు అయ్యప్ప మాలధారణ స్వాములు మాట్లాడుతూ గతంలో కూడా హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వికృత చేష్టాలకు పాల్పడిన దుండగుడే మరోసారి ప్లెక్సీలను ధ్వంసం చేయడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎనమిది సంవత్సరాల క్రితం చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల మనోభావాలను కించపర్చిన వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలకు ఎవ్వరు పాల్పడకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వాములకు మద్దతుగా మండల కేంద్రంలో అన్ని వ్యాపార దుకాణాలు బందును పాటించాయి. సీఐ కనకయ్య గౌడ్ అసభ్యకరకంగా ప్రవర్తించి అయ్యప్ప స్వాముల మనోభావాలు కించపర్చేలా వ్యవహారించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, జైలుకు పంపుతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ర్యాలీగా పోలీసు స్టేషన్కు వెళ్ళిన స్వాములను స్వంత పూచికతపై విడుదల చేశారు.

ఆయన వెంట బిజినేపల్లి ఎస్ఐ శ్రీనివాసులు, నాగర్కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్, తిమ్మాజీపేట, తాడూరు ఎస్ఐలు, ఏఎస్ఐలు శ్రీనివాసులు, సయ్యద్ ఆలీ, పోలీసు సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. ఆంజనేయ స్వాములుఉన్నారు.

## నేడు జగ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు..

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నారాయణపేట సరిహద్దు ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ హంద్రికి జగ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు ఆనందప్ప తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం పల్లకి సేవ, గుర్రాలపై విగ్రహాలను ప్రత్యేక ఊరేగింపు అనంతరం గొలుసు తెలిపే కార్యక్రమం ఉంటుందన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో రూ.2.72 లక్షల అవినీతి

- రికవరికి ఆదేశించిన పిడి
- పనిచేయడం ఇష్టం లేకుంటే మానేయండి
- ఉపాధి హామీ అవకతవకలపై ఆగ్రహం
- అదనపు పిడి బాలరాజ్




**రాయి కొడు డిసెంబర్ 10 (జనం సాక్షి ) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో రూ. 2.72 లక్షల అవినీతి జరిగినట్లు మంగళవారం జరిగిన సామాజిక తనిఖీలు బయటపడినట్లు అదనపు పీడి బాలరాజు వెల్లడించారు. ఇజీఎస్ లో బాధ్యత అరహితంగా విధులు నిర్వహిస్తే ఎలా? పనిచేయడం ఇష్టం లేకుంటే మానేయండి అంటూ ఉపాధి హామీ పథకం సిబ్బందిపై డ్వామా అదనపు పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ ఆవరణలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. గత ఆరు మాసాలుగా మండలంలో ఉపాధి పథకంలో 151 పనుల గాను రూ.7.51 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని కుస్నూర్, ఇందూర్, తదితర గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు, ఆశా వర్కర్లకు ఈజీఎస్ బిల్లులు చెల్లించిన్నట్లు వెల్లడించారు. రూ.2.72 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు గుర్తించి రికవరికి ఆదేశించారు. ఈ సందర్భంగా డ్వామా అడిషనల్ పీడీ బాల్ రాజ్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే అవనికి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయడం ఇష్టం లేకుంటే మానుకోవాలని సూచించారు. ఆశ, పంచాయతీ వర్కర్లకు ఉపాధి హామీ పథకంలో బిల్లులు చెల్లించడం చూస్తుంటే మీ పనితీరు కు అద్దం పడుతుందన్నారు. ఈజీఎస్ పనుల్లో సిబ్బందితోపాటు , గ్రామ పంచాయతీ కార్యదర్శుల బాధ్యత అంతే ఉంటుందన్నారు. ఇజీఎస్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారి ఉద్యోగానికే ప్రమాదమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వర్, క్వాలిటీ కంట్రోల్ అధికారి సుభాష్, ఎస్ ఆర్ బాలు నాయక్, ఏపీడి రాజు, ఎంపీడీవో మహమ్మద్ షరీఫ్, ఏపీవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోటా పోటీగా మండల స్థాయి క్రీడా పోటీలు..!



**న్యాల్ కల్, డిసెంబర్ 10, (జనం సాక్షి) :** తెలంగాణ విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన సీఎం క్రీడా పోటీలు హెూరా హెూరీగా ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ స్థాయిలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలను హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్, మండల విద్యాధికారి మారుతి, తదితరుల పర్యవేక్షణలో క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీ, కోకో, పరుగు పందెం, వాలీబాల్, తదితర క్రీడా పోటీలు హెూరా హెూరీగా జరిగాయి. న్యాల్ కల్, చాల్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీలో చాల్కి విద్యార్థులు విజయం సాధించారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేష్ కుమార్, ఉపాధ్యాయులు వెంకట రామిరెడ్డి, శంకర్, రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు ధనరాజ్, పాల్గొన్నారు.

# నేడే జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

- వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు16 రకాల కమిటీల ఏర్పాటు
- డిఇఓ ఎ. రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,**
**డిసెంబర్ 10 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 ,13వతేదీల్లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జిల్లాస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈఓ ఎ. రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం కోసం సంబంధిత అధికారులతో డిఇఓ రమేష్ కుమార్ సమీక్షించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో 300 నుంచి 400 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొనే వారికి వసతి, భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు. జిల్లాస్థాయిబాల వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతం చేసేందుకు 16 రకాల టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో వసతితో పాటు, లహరి ఫంక్షన్ హాల్ లో భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులను డిఇఓ ఆదేశించారు. ఈనెల 11వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులకు డిఈఓ దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అసౌకర్యాలకు తావివ్వకుండా వైజ్ఞానిక ప్రదర్శనను అత్యంత పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనను తిలకింపచేందుకు అన్ని పాఠశాలల నుండి విద్యార్థులను తరలించేందుకు కావలసిన రవాణా ఏర్పాటులను, భద్రతాపరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఈనెల 13వ తేదీన నిర్వహించే ముగింపు కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులతో వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్టు డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లు ముందస్తు అరెస్టు



**చారకొండ, డిసెంబరు 10 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో చారకొండ మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న ఆశ వర్కర్లు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధం కావడంతో పోలీసులు మంగళవారం ఉదయం వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఆశ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి గతంలో వారు చేసిన సేవలకు పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే చెల్లించి వారికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో సత్యవతి, విద్యారాణి, రాములమ్మ, సువర్ణ, శివలీల, సన, జ్యోతి, స్వర్ణలత, యాదమ్మ, ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మఖ్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 1996-2001 బ్యాచ్ విద్యార్థులు మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఒకే దగ్గర కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.కృష్ణ, జి.వీరేందర్, రమేష్, జైపాల్ రెడ్డి, కె.రామలింగం యాదవ్, యూ. అంజప్ప, ఆర్ఎంపి రామలింగం, పి.ఆంజనేయులు, జి. అంజప్ప, సి.బాలయ్య, బాలరాజు గౌడ్, సునీత, హైమావతి, ఈరమ్మ, కృష్ణవేణి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే



**ఖిల్లా ఘనపురం 10 ( జనం సాక్షి) :** ప్రజా పాలన భాగంగా ఇళ్లు లేని వారు దరఖస్తూ చేసుకున్న అభ్యర్థుల ఇంటి ఇంటి సర్వే కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం లో ని ప్రత్యేక అధికారి సుదీర్ రెడ్డి, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో వాడ వాడ తిరిగి ప్రజా పాలన లో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఇండ్ల దగ్గరకు వెళ్లి వారి దగ్గర నుండి పూర్తి వివరాలు అడిగి కలి స్థలం ఉంటే వాటి పత్రాలను, ఇంటి టాక్స్ పత్రాలను, ఇంటి పరిసర ప్రాంతాలను, పరిశీలించి మొబైల్ ఫోన్ ప్రత్యేక డిజిటల్ యాప్ లో ఫోటోలను తీసుకోవడం జరిగింది, గ్రామంలో దాదాపు 1,668 వరకు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు,పది రోజుల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరివి ఇంటి ఇంటి కి వెళ్లి చూసి డిజిటల్ ఫోటోలను ఆన్లైన్ లో చెరుస్తామని గ్రామ కార్యదర్శి రవి తేజ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుదీర్ రెడ్డి,కార్యదర్శి రవితేజ, అక్యారీ వెంకటేష్, శేఖర్, నాగన్న,పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి పాలా భిషేకం..!



**న్యాల్ కల్, డిసెంబర్ 10, (జనం సాక్షి) :** మండలంలోని మల్గి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో కీలకపాత్ర వహించిన మాజీ ముఖ్య మంత్రి, పార్టీ అధినేత కేసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని కుట్ర పూరితమైన ఆలోచనలతోనే ప్రస్తుత పాలక ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం దురదృష్టకరమని స్థానిక పార్టీ నేతలు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు జడ్గొండ మారుతి, శివానంద శ్రీపతి, సిద్ధారెడ్డి, అఖిల్, సందీప్, దత్తు, రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహన



**మక్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నమూనా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులుగా ఐదు వార్డుల గాను ప్రతి వార్డులో ఇద్దరు చొప్పున విద్యార్థులు పోటీపడ్డారు. అనంతరం నామినేషన్ ప్రక్రియ ప్రచారం, పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా, మక్తల్ మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అనిల్ గౌడ్ పాల్గొన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు తమ ఆధార్ కార్డును చూపించి చూపించి పోలింగ్ లో పాల్గొని ఓటింగ్ వినియోగించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఐదు వార్డు సభ్యులను సర్పంచులు గా ఎన్నికైన వారిని ప్రకటించి నమూనా ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సీఎం కప్ క్రీడ పోటీలు



**మునిపల్లి,డిసెంబర్ 10(జనం సాక్షి ):** మండల స్థాయి క్రీడా పోటీలు మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం నాడు అథ్లెటిక్స్ ,ఫుట్బాల్ పోటీలు జరిగాయి.ఈ పోటీలలో ఫుట్ బాల్,పరుగు పందెం 100 మీటర్లు 200 మీటర్లు 400 మీటర్లు 800 మీటర్లు 1500 మీటర్లు 3000 మీటర్లు, లాంగ్ జంప్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, షార్ట్ పుట్, సబ్ జూనియర్స్ ట్రాయాత్లాన్ లు జరిగాయి.ఈ పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.బి రామాచారి, ఎంపీడీవో హరి నందన్ రావు ఎంఈఓ భీమ్ సింగ్, మాజీ సర్పంచ్ పిల్లోడి సతీష్, నాయకులు మసూద్ పటేల్, ప్రిన్సిపల్ కృష్ణ చైతన్య, వ్యాయామ ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, గీత, మన్సూర్ అహ్మద్, సురేందర్, సుధాకర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల యోగక్షేమాలు పిల్లలు చూసుకోవాలి

**రేగోడ్ తహసిల్దార్ నరేష్**



**రేగోడ్ డిసెంబర్10(జనం సాక్షి) :** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల యోగక్షేమాలు తన కుమారులు, కూతుళ్ళపైనే ఉంటుందని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని మంగళవారం నాడు రేగోడ్ తహసిల్దార్ నరేష్ తెలిపారు. మండల కేంద్రమైన రేగోడ్ గ్రామానికి చెందిన ఎనకతల సంగారెడ్డి తన యోగక్షేమాలు చూసుకోవడం కోసం మెయింటినెన్స్ చార్జీల కోసం తన కుమారుడైన మైపాల్ రెడ్డికి నెలకు 5000 రూపాయలు కోరారు. అందుకు తన కుమారుడైన మహిపాల్ రెడ్డి నిరాకరించడంతో మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ మెదక్ ఆర్డీవోకు అర్జీ పెట్టుకున్నారు. ఆర్డిఓ నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఎనకతల మహిపాల్ రెడ్డి పేరున ఉన్న భూమి ఒక్క ఎకరం మూడు గుంటల భూమిని రేగోడ్ తహసిల్దార్ నరేష్ సంగారెడ్డి పేరున మంగళవారం నాడు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లు తెలిపారు.

ఎనకతల సంగారెడ్డి సంతోషంతో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,తహసిల్దార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ నరేష్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై మెయింటెనెన్స్ వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్2007 ప్రకారం ఆర్డిఓ సీనియర్ సిటిజన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ప్రభుత్వ అధికారులు

**నర్వ (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో శ్రీపురం గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ విద్యార్థులకు పెట్టె మాధ్యాహ్న భోజనం పరిశీలించారు.మెనూ ప్రకారం పెట్టాలని పురుగులు లేని,బుజు పట్టని బియ్యం వండలని,లేత కూరగాయలు నాణ్యమైన నూనెలు వాడాలని సూచించారు.భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.శ్రద్దగా చదివి మి పాఠశాలకు మితల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈసందర్బన కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి గంగాధర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతరలో రోడ్ల పరిశుభ్రత ఏది

- **వెలగని ఎల్ఈడి బల్బులు**

**మల్దకల్ డిసెంబర్ 10 (జనంసాక్షి):** నడిగడ్డలోని ప్రసిద్ధమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గ్రామ రోడ్లు అపరిశుభ్రంగా నెలకొని ఎక్కడ చెత్త అక్కడ ఉంది.ముఖ్యంగా మెయిన్ రోడ్డు పరిశుభ్రత లేకపోవడంతో చెత్తాచెదారంతో నిండి ఉంది. దేవాలయానికి వెళ్లే భక్తి మార్గం రహదారుల పరిస్థితి గుంతల మయంగా మారు వాహనదారులకు ఇబ్బంది నెలకొంది.దేవాలయానికి వెళ్ళే రహదారులు సెంట్రల్ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయగా వాటిలో ఒక బలుపు కూడా వెలగడం లేదని భక్తులు వాపోతున్నారు.గతంలో సర్పంచులు ప్రతిష్టకు భంగం కలగకుండా జాతరను విజయవంతంగా నడిపించేందుకు రహదారులు త్రాగునీరు లైట్లు పరిశుభ్రత తగు చర్యలు తీసుకొని విజయవంతం చేశారు.కానీ సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి లే బాధ్యత నిర్వహించాల్సి ఉంటుంది.కానీ వారి అడ్రస్ లేదని జాతరలో దుకాణాలకు కనీసం బార్డర్ చేయాల్సి ఉండగా ఎక్కడపడితే అక్కడ దుకాణాలు వేయడంతో జాతరలో భక్తులు ఇబ్బంది పడాల్సి వస్తుందని పలువురు సూచిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రోడ్లు,పరిశుభ్రత, త్రాగునీరు, లైట్లు తదితర వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# క్రీడలు మానసిక, శరీరక ఉల్లాసానికి దోహదం

- **క్రీడలు మానసిక, శరీరక ఉల్లాసానికి దోహదం**
- **జోగిపేట ఆర్డీవో ఆర్. పాండు**

**జోగిపేట, డిసెంబర్10( జనం సాక్షి ):** క్రీడలు మానసిక, శరీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీలో క్రీడాకారులు పాల్గొనాలని జోగిపేట ఆర్డీవో ఆర్. పాండు అన్నారు. జోగిపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న మున్సిపల్, మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ సిహెచ్. తిరుపతిలతో కలిసి ఆర్డీవో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలపై యువత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనన్నారు. గెలుపు కోసం క్రీడాకారులు ప్రయత్నించాలన్నారు. పండుగ వాతావరణంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. దీనికి ముందు క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. ఈనెల12 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, అందోల్ తహసిల్దార్ విష్ణుసాగర్, విద్యాధికారి కృష్ణ, ఎంపీడీఓ రాజేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పీఈటిలు వి.భి.శ్రీనివాస్, రామకృష్ణ, మున్సిపాల్ శానిటేషన్ ఇన్ స్పెక్టర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- **ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్2 పరీక్ష**
- **జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**
- **హాజరు కానున్న 15,218 మంది అభ్యర్థులు**
- **పరీక్షా సమయాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు**
- **అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**





**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 10( జనం సాక్షి ) :** గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పోలీస్ , రెవెన్యూ ,మునిసిపల్ ,ఆరోగ్య శాఖ , పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం 41 పరీక్ష కేంద్రాలను ఎనిమిది రూట్ లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారుల్సు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు.

పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,15218 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు , డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3.గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, ఈ పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ టాయిలెట్స్, తాగునీటి వసతి , విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

సమావేశం లో ఈ అదనపు ఎస్పి సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని గాయత్రి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ నాయక్ , తాసిల్దార్ దేవదాస్, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం : మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** రాజీ మార్గం రాజమర్గమని, వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారు ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, జిల్లా ఎస్పీ డి.జానకి అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజీమార్గం రాజమార్గమని, క్షణికావేశంలో కేసులు పెట్టుకో ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడుతూ, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని అన్నారు.

లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ జాతీయాలోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీపడదగిన కేసులలో



క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో రాజీ పడదగిన కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు.

# గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15,16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజియనల్ కో ఆర్డినేటర్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన నిబంధనలు పై అవగాహన కలిగించారు. గ్రూప్ 2 పరీక్షలలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్త గా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ



చేసిన నిబంధనలు ననుసరించి నిర్వహించాలని అన్నారు. జిల్లాలో డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 20584 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**టేక్మాల్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు టేక్మాల్ మండల పరిధిలో పలు గ్రామాలలో 39 మంది లబ్ధిదారులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



టేక్మాల్ మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ రమేష్, భక్తుల కిషోర్, ఆకులపల్లి పాపయ్య, భూమ్ రెడ్డి, రామచందర్, ఆసిలి సాగర్, చల్ల అనిల్, ఎర్రోళ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్‌లో మంగళవారం ఆశావర్కర్స్ ను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీర్ తో పటు పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో పాటు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ కూడా వెళ్లి వారిని పరావిమర్శించినట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

**నంగునూర్ డిసెంబర్ 10( జనం సాక్షి) :** తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పనికి నంగునూర్ మండల కేంద్రంలో నిరసనగా



తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన భారస పార్టీ మహిళలు, కుటుంబ సభ్యులు. కొత్త విగ్రహం తెలంగాణ అస్తిత్వనికి భంగం కలిగించే విదంగా ఉన్నదని, దీన్ని నంగునూర్ మండల భారాస పార్టీతీవ్రంగాఖండించింది. ఇలాంటి చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను,గ్యారెంటీలను నెరవేర్చాలని నంగునూర్ మండల భారస పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# అనుమానాస్పదంగా యువతి మృతి

**మల్దకల్ డిసెంబరు 10(జనం సాక్షి)** జిల్లా కేంద్రంలోని సోమవారం భీంనగర్ లోని ఓ ఇంట్లో బోయ పవిత్ర అనే యువతి ఉరి వేసుకుని అనుమానాస్పద మృతి చెందింది.కమ్మరి వినయ్ అనే యువకుడిని రెండు సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నట్టు సమాచారం ఇద్దరిది



మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు.భర్త కమ్మరి వినయ్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్టు ఆరోపిస్తున్న మృతురాలు పవిత్ర బందువులు.భర్త కమ్మరి వినయ్ పై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు. ఎస్సై కళ్యాణ్రావు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# చేర్యాల మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 10 :** చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను స్పెషల్ ఆఫీసర్ నాగరాజు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు, యువత గంజాయి, సిగరెట్లు, తాగుడుకు బానిస కాకుండా యువత అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, సంతోషం కలుగుతుందని అన్నారు. క్రీడలు మూడు రోజులపాటు కొనసాగుతాయని అన్నారు. కబడ్డీ, వాలీబాల్, కోకో మొదలగు ఆటలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ అలీ, చేర్యాల తహసిల్దార్ అమీర్ అహ్మద్ ఖాన్, మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.




# అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

## షీ టీం పోలీసులు

**మక్తల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యతకు క్రీడలు దోహదపడతాయి




**ఝరాసంగం, డిసెంబర్ 10(జనం సాక్షి):** శరీర దారుఢ్యతకు క్రీడలు ఎంతో దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరా సంఘంలోని మోడల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండల స్థాయిలో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, ఎంపిడివో సుధాకర్, ఎపివో రాజ్ కుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**టేక్మాల్, డిసెంబర్ 10 (జనం సాక్షి ):** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని టేక్మాల్ పోలీసులు సీజ్ చేశారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు చెందిన డీసీఎంలో రేషన్ బియ్యం బస్తాల లోడుతో 161 జాతీయ రహదారి లో వెళుతుండగా మండలపరిధిలోని బోడ్మట్ పల్లి వద్ద మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. డీసీఎం ఎంహెచ్ 26 బిడి 8051 అందులో 150



క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. మెదక్ సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ప్రణీతరెడ్డి ఫిర్యాదు మేరకు డీసిఎం డ్రైవర్ సయ్యద్ మహమ్మద్ పై కేసు నమోదు చేశారు. ఈ బియ్యం బస్తాలను శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ లక్ష్మీ నగర్ పాపన్నపేట్ లో భద్రపరిచినట్లు తెలిపారు.

## సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్ కిట్‌లు పంపిణీ



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** పిల్లల మర్రి సైన్స్ ఫోరమ్, సైన్స్ అకాడమీ, విద్యా శాఖల ఆధ్వర్యంలో 80 మంది ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ ను జిల్లా కేంద్రంలోని ఆర్ ఎం ఓ సమావేశ హాల్లో మంగళవారం ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్ పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని, సైన్స్ కిట్స్ ఉపయోగించి పేద విద్యార్థులకు ప్రయోగాత్మక భోధన చేసి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించాలని అన్నారు. పిల్లలమర్రి సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు పద్మావతి, జనరల్ సెక్రటరీ శంషీర్, మాజీ అధ్యక్షులు జీకే ఆనంద్, సైన్స్ అకాడమీ కోర్స్ డైరెక్టర్ ప్రవంతి, ఫిజిక్స్ ప్రొఫెసర్ సత్యానంద్, డాక్టర్.రేవతి, ఆమెర్, పిల్లల మర్రి సైన్స్ ఫోరమ్ సభ్యులు సాయిబాబా, రేవతి, అరుణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి) :** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపుమేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి నే తాము తెలంగాణ తల్లిగా భావిస్తామని అన్నారు. తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో గల పండుగ సాయన్న విగ్రహానికి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మోతీ నగర్ లోని గల భేతేస్తా హెూలీ చర్చ్ 6 వ వార్షికోత్సవ కార్యక్రమంలో మంగళవారం మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.



## చిరకాల వాంఛ నెరవేర్చిన మక్తల్ ఎమ్మెల్యే

**నర్వ (జనంసాక్షి) :** నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్.వాకిటి శ్రీహరి నర్వ పరిధిలో గ్రామాల ప్రజలకు కాన్పుల, ఏమర్జెన్సీ అవసరం అయినపుడు జిల్లా ఆసుపత్రికీ వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటున్న విషయాన్ని గ్రహించి,ప్రభుత్వంతొ చర్చించి ఇచ్చిన మాటప్రకారం నర్వకీ అంబులెన్సు తీసుకురావడం జరిగింది.నిన్న జెండాఊపి అంబులెన్సు ప్రారంభించారు.అనంతరం యంకి గ్రామంలో విధి లైట్లు ఓపెన్ చేశారు.లబ్ధిదారులకు సిఎమ్ ఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని నియోజక వర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్.ఎన్ఆర్ఐ కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్,జిల్లా,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న 134వ ఘనంగా వర్ధంతి



**కృష్ణ, డిసెంబర్ 10 (జనం సాక్షి) :** మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో మంగళవారం సాయంత్రం ముదిరాజ్ ముద్దు బిడ్డ పండుగా సాయన్న 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన పేదలకు చేసిన సేవలు మరువలేని వని అయన బాటలోనే నడవడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాపై 7వ తేదీ నుండి 12 వరకు అభ్యంతరాలు సమర్పించండి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ ల జాబితా పై ఈ నెల 7 నుండి 12 వరకు అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7 న గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీ లు, మండల పరిషత్ కార్యాలయాలలో ప్రచురించినట్లు తెలిపారు. ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్ ల జాబితా పై ఈ నెల 7 నుండి 12 వరకు అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 12 న మండల స్థాయిలో ఆయా మండలాల ఎం.పి.డి.ఓ లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 13 న వచ్చిన అభ్యంతరాలు, ఆక్షేపణలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 17 న జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది పోలింగ్ స్టేషన్ ల జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థ సారథి, అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ(కాంగ్రెస్),సురేష్,రాజ్ కుమార్ (సిపిఎం), సాదత్ (ఎంఐఎం), రాజేందర్ రెడ్డి(బిజెపి),బి.ఎం.సామ్యూల్ (వైఎస్ఆర్ సీపీ) తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణర్థమే మృత్యుంజయ మంత్రం

### బర్ధీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్



**ఝరాసంగం, డిసెంబర్ 10(జనం సాక్షి):** లోక కళ్యాణర్థమే మృత్యుంజయ మంత్రం చేపడుతున్నామని బర్ధీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బర్ధీపూర్ దత్తాగిరి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవసింతనతో పూజలు నిర్వహించాలన్నారు. ప్రతి నెల ఆశ్రమ ఆవరణలో మృత్యుంజయ హెూమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఒక కాలానికి ఒక ప్రాంతానికి పరిమితమైన మానవుల అభివృద్ధిని కోరుకుంటూ తగిన మార్గాలను బోధించే వాడే గురువు అన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లు సైతం మానవులే నని అన్నారు. ఈ కలియుగంలో వీరిని దేవుళ్ళుగా పోల్చి వారికి నిత్య పూజలను అందజేస్తున్నామన్నారు. భారతదేశంలో ఏడు కోట్ల మంది దేవత మూర్తులు, సత్పురుషులు ,సంతులు దర్శనమిస్తున్నారన్నారు.

## మహబూబ్ నగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ డి జానకి మహబూబ్ నగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లతో ప్రత్యేకంగా మాట్లాడుతూ మీరందరూ మంచి ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ కలిగి ఉన్నారనీ, కావునా విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన పాటించమని, ప్రస్తుతం పోలీస్ విభాగంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ముందుకెళ్లాలని అన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి ఫైళ్లు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఇన్స్పెక్టర్ కు సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ, పరదర్శక ఇంస్టిగేషన్ ఉండాలని, కేసులలో శిక్షల శాతం పెంచాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వెంకటేశ్వర్లు, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఐజాజ్ అహ్మద్, ఎస్పీ సిసి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం వేపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ఆస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట గది, స్టోర్ రూం లను పరిశీలించారు. వంట గదిలో సరను చూసి వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. 10 వ తరగతి లో పాఠ్యాంశాలు, బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టమైన సబ్జెక్ట్ లు, సులువైన సబ్జెక్ట్ ల గురించి అడుగగా గణితం, ఫిజికల్ సైన్స్ సబ్జెక్ట్ లు కష్టమైన సబ్జెక్టులుగా విద్యార్థులు తెలిపారు. ప్రత్యేక తరగతులు గురించి అడిగారు. ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు కష్టమైన సబ్జెక్ట్ లపై దృష్టి సారించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు గౌరీ శంకర్ తదితరులు ఉన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన పశువైద్యాధికారి



**రాజోలి, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి నూతన పశువేద్యాధికారి మల్లేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. పశు పోషణ వల్ల రైతులు ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. పశువుల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయక అప్రమత్తంగా ఉంటూ, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండలంలోని పాడి రైతులు ఉచిత పశు వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మల్లేష్ ఓ ప్రకటనలో కోరారు.

# తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం తెలంగాణను అవమానించడమే

**తెలంగాణ ఉద్యమకారుడు, కౌడిపల్లి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి):** తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసిందని తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజలకు దూరమయ్యేలా రూపురేఖలు మార్చిందని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరు చేయడం కాంగ్రెస్ పార్టీ గుర్తును జ్ఞప్తికి తెచ్చేలా అభయహస్తం చూపేలా విగ్రహాన్ని రూపొందించడం సరికాదన్నారు. వెంటనే తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖలు మార్చినందుకు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పి యధావిధిగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకోవాలని. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో వర్షాకాలం యాసంగికి సంబంధించి రూ. 15000 జమ చేయాలని రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతినెలా రూ .2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 100% రుణమాఫీ అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రుణమాఫీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు భీమా అమలు చేయడంతో పాటు మిగిలిన అన్ని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పోరాడుతుందని అన్నారు.

# చెయ్యి గుర్తుకోసమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు

**ప్రభుత్వాలు మారినప్పుడల్లా తల్లులు మారాలా**

**ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10(జనం సాక్షి):** ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పోటీ పడాలి తప్ప విగ్రహాలు మార్చడంలో కాదు... 14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్తిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహన్ని మార్చారని బిఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రజాకార్ల పాలన ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిందన్నారు. చిన్న చిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళ్లు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు విగ్రహాలు మార్చడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, కౌన్సిలర్ లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, కిష్టయ్య,ఆంజనేయులు రాజు, సంగ. శ్రీకాంత్, సాంబశివ రావు, ఎలక్షన్ రెడ్డి, ప్రభాకర్, సాప. సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మహమ్మద్, మోహన్ రాథోడ్, గట్టేష్,రుక్మాచారి, రంజిత్, కిరణ్, దశరథం, అమీర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉత్తేజానికి క్రీడలు దోహదం చేస్తాయి

**రాష్ట్ర టీపీసీసి కార్యదర్శి దేవుల లపల్లి యాదగిరి**



**నంగునూరు డిసెంబర్ 10 (జనం సాక్షి) :** నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకున్నటువంటి సీఎం.కప్ 2024 కబడ్డీ కోకో వాలీబాల్ మండల స్థాయి ఆటల పోటీలు నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి యువజన నాయకులు సాదుల పవన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రెడ్డి క్రీడలు నిర్వహించడం చాలా సంతోషమని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తాయని విద్యార్థులు సీఎం ట్రోఫీని సదిని ఏం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టి పి సి సి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు సాదుల పవన్ కుమార్ తహసిల్దారు సరిత ఎంపీడీవో లక్ష్మప్ప ఎంఈఓ దేశ్ రెడ్డి రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫు, పంచాయతీ కార్యదర్శి మాజీ ప్రజాప్రతినిధులు యువకులు నాయకులు విజయవంతంగా పాల్గొనడం జరిగింది.ఆటల పోటీలు వివిధ పాఠశాల నుండి వచ్చినటువంటి పీఈటి టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.




# పార్టీలకతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్

**మునిపల్లి,డిసెంబర్ 10(జనంసాక్షి) :** పార్టీలకతీతంగా సీఎం సహాయనిధిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజానర్సింహ్మా అందజేస్తున్నారని రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ కురుమ అన్నారు.మంగళవారం నాడు మునిపల్లి మండలం మల్లికార్జునపల్లిలో బిఆర్ ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు రాములు భార్య పాపమ్మకు రూ.లు 60వేల చెక్కును అందజేశారు.గతంలో బిఆర్ ఎస్ నాయకులు తమ కార్యకర్తలకే సిఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరి చేసుకునే వరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పార్టీలక తీతంగ్ మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం,సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, నాగన్న,మల్లయ్య, శంకర్,సుబ్బారావు, సాయి, పాషా,మొగులయ్య, జహీర్,మైను, బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్మేట పురుషుల పొదుపు సంఘంలో మరణించిన సభ్యుని కుటుంబానికి క్లైం అందజేత

**నంగునూరు డిసెంబర్ 9( జనం సాక్షి) :** నర్మేట పురుషుల పొదుపు సంఘంలో వడ్లకొండ రాజు అనే సభ్యుడు మరణించినందున అతనికి చెల్లించాల్సిన అభయనిది విపత్సహాయం 10,000 సామూహిక నిధి క్లైం 30,000 పొదుపులు బోనస్ లు మొత్తం కలిపి 49,830/- రూపాయలు సమితి అధ్యక్షులు కడారి తిరుపతి రెడ్డి గారు సిడిఎఫ్ అధికారి జి రేణుక సంఘం అధ్యక్షులు బాలయ్య ఉపాధ్యక్షులు పర్శరాములు పాలకవర్గం డ. కనకయ్య %ూ%.రాజెందర్ ధన్ రాజు మల్లేశం చారికుమార్ మరియు సంఘ గణకులు రఘురాములు అందరు కలిసి అతని నామిని అయిన వారి యొక్క తల్లి వడ్లకొండ గంగవ్వ గారికి మొత్తం డబ్బులు అందజేయడం జరిగినది.ఇలా ఈ సంఘం ద్వారా పేద ప్రజలకు వారి యొక్క కుటుంబ సభ్యులకు ఎంతో కొంత ఆర్థిక సహాయనందించడం జరుగుతున్నది కాబట్టి వీటిని ఆదర్శంగా తీసుకొని ప్రజలు వినియోగించుకోగలరని కోరుచున్నాము.

# టేక్మాల్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



**టేక్మాల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో టేక్మాల్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన అభివృద్ధి మీద దృష్టి సాధించకుండా, 6 గ్యారంటీలు అమలు చేయకుండా, రాష్ట్రంలో మార్పు తెస్తానని చెప్పి, తెలంగాణ తల్లిని మార్చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరి సిద్ధయ్య, నాయి కోటి భాస్కర్, సుధాకర్,సాయిలు, సాధు కిషన్, సాయిబాబా, గోవింద్ చారి,మల్లేశం,రమేష్ నాయక్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**దౌల్తాబాద్, డిసెంబర్ 10( జనం సాక్షి ) :** యువత క్రీడలపై దృష్టి సాధించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, మండల విద్యాధికారి కనకరాజు,ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలో లింగరాజు పల్లి ఎం జె పి పాఠశాలలో సీఎం కప్ క్రీడ పోటీలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్పు 2024 టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, ఎంపీ ఓ గపూర్ ఖాద్రి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ అది వేణుగోపాల్, పి ఈ టి లు సురేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**నాగల్గిద్ద డిసెంబర్ 10 (జనంసాక్షి) :** నాగల్గిద్ద మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలు స్పెషల్ ఆఫీసర్ బలరాం,తహశీల్దార్ శివశంకర్,ఎంపిడిఓ మహేశ్వర్ మంగళవారం ఉదయం 11గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత. పాఠశాలలో ప్రారంభించారు.ఇవి మూడు రోజులు జరగనున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రీడలలో గెలుపొందిన వారు పాల్గొంటారు. ఇక్కడ పాల్గొని విజయం సాధించిన వాళ్ళు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు.





## కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం

**నాగల్గిద్ద డిసెంబర్ 10 (జనంసాక్షి) :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం భాగంగా మంగళవారం నిజాంపేట్ గ్రామంలో కుష్టు వ్యాధి అనేది మైక్రో బాక్టీరియా లేప్రే అనే బాక్టీరియా వలన వస్తుంది యొక్క వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి సగటును మూడు నుండి ఐదు సంవత్సరాలు వరకు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డా. సరస్వతి మేడమ్ ఎల్సీడిసి రాష్ట్ర మానిటర్ %ఆ% డా. సంధ్యారాణి మేడం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ నారాయణఖేడ్ పిహెచ్‌సిని నిజాంపేట్‌లో సందర్శించి రికార్డులను సరిచూసారు. మరియు నిజాంపేట్ గ్రామం ఇంటింటికి ఎల్‌సిడిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ రాజేశ్వర్ ఎంఓ, శేఖర్ రెడ్డి డిపిఎంఓ మరియు పిహెచ్‌సి వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు.

## ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**కొల్చారం మండల ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు గీత**




**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కొల్చారం మండల ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు జలగం గీత అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంనుంచి హైదరాబాదు కోటి లోని కమిషనరేట్ ముట్టడికి మంగళవారం తరలి వెళ్తున్న ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు జలగం గీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ధర్నా చేస్తున్న ఆశ వర్కర్ల దగ్గరికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజన్న వచ్చి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనంతో పాటు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చాడన్నారు. తమకు ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని , అలాగే న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు లక్ష్మి, గీత,కవిత, అనిత, రామలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబులకు జైలు శిక్ష

**కోహెడ డిసెంబర్ 10:(జనంసాక్షి ) :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన ఇద్దరికీ 7 రోజులు జైలు శిక్ష మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు హుస్నాబాద్ న్యాయమూర్తి ఏ. క్రిష్ణ తేజ్ తీర్పు నిచ్చారు. వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 10 మందిని కోహెడ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి శ్రీ ఏ. క్రిష్ణతేజ్ గారు 8 మందికి 12 వేల రూపాయల జరిమానా విధించారు. అధిక మోతాదు గా మద్యం సేవించి వాహనం నడిపిన రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన చింతల అనిల్ కుమార్, కాచాపూర్ గ్రామం కోహెడ మండలం చెందిన జేరిపోతుల ఎల్లయ్య లకు ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష విధించినట్లు కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించినట్లు సి.డి.ఓ. వై. సంజీవ్ తెలిపినట్లు ఎస్సై విలేకరులకు తెలిపారు.



## బంజారా ప్రజలలో భక్తిభావం పెంపొందించడానికి కృషి

**సంత్ జగదీశ్వర నంద్ మహారాజు**

**సంగాయిపేట బిమ్లా నాయక్ తండాలో ఘనంగా భోగ్ బండార్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి):** బంజారాలలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడం దుర్వ్యసనాలకు దూరంగా ఉంచడం కోసం నాలుగు రాష్ట్రాలలో పాదయాత్ర పూర్తి చేసినట్లు బంజారాల ఆధ్యాత్మిక గురువు సంత్ జగదీశ్వర్ నంద్ మహారాజ్ అన్నారు. మంగళవారం సంగయ్యపేట భీమ్లా నాయక్ తండాలో నూతనంగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ జగదాంబ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అడవుల్లో ఉండే బంజారాలకు భక్తి భావం తక్కువగా ఉందన్నారు వారిలో భక్తి భావం పెంపొందించి ఆధ్యాత్మికతవైపు నడపడం దుర్వేసనాలకు దూరంగా ఉంచడం బంజారా పిల్లలు ఉన్నత చదువులు చదివేలా చేసి ఆర్థికంగా స్థిరపడేలా చేయడం కోసం ఇప్పటివరకు నాలుగు రాష్ట్రాలలో పాదయాత్ర చేసినట్లు బంజారాల ఆధ్యాత్మిక గురువు జగదీశ్వర్ నంద్ తెలిపారు. ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ జగదాంబిక అమ్మవారు ఆలయాలు నిర్మించి బంజారా లు ఆధ్యాత్మికంగా ముందుకెళ్లాలని దుర్వేసనాల మద్యం కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బంజారా మహిళలు తమ ఆటపాటలతో గురు ఆధ్యాత్మిక గురువుకు ఘన స్వాగతం పలికారు అనంతరం నూతన ఆలయంలో బోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ తండాలకు చెందిన గిరిజన యువకులు రాజు, చందర్, బద్య నాయక్, బిక్షపతి రాందాస్, ప్రకాష్,కేవులా, జైపాల్, లక్ష్మణ్, పెంట్యా తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిలపి చేడ్ మండలంలోని జగ్గంపేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. జగ్గంపేట గ్రామానికి చెందిన నాగనోళ్ళ పోచయ్య (50 ) నివాసం ఉండేందుకు గత కొద్ది నెలల క్రితమే ఇంటి నిర్మాణం చేశారు. ఈ నిర్మాణానికి అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించారు. సోమవారం నాడు ఇంటి నుండి వెళ్లి సాయంకాలం వరకు ఇంటికి రాకపోవడంతో బంధుమిత్రుల కు సమాచారం ఇచ్చి వెతకగా ఆచూకీ లభించలేదు. మంగళవారం నాడు వారి వ్యవసాయ క్షేత్రం వద్ద పోచయ్య పడి ఉండడాన్ని స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి వెళ్లి పరిశీలించగా పోచయ్యగానే గుర్తించారు. పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారించారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించగా భార్య షేకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చిలప్ డ్ ఎస్ఐ నర్సింలు తెలిపారు.మృతదేహాన్ని జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమాటం నిమిత్తం కుటుంబీకులకు అందజేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## తెలంగాణ తల్లి రూపును మార్చడం కాదు

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి : కొల్చారం మండల బిఆర్ఎస్ నేతలు**



**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం... ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం... ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లిందని కొల్చారం మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రాంపల్లి గౌర్శంకర్ గుప్తా, మండల బి ఆర్ ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు విమర్శించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గన్ పూర్ లో మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు కొల్చారం మండలం శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ ను తెలంగాణ ప్రజల నుండి దూరం చేసేలా తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను లేకుండా చేసి కాంగ్రెస్ అభయ హస్తం గుర్తు కనిపించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అరిగే రమేష్, జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్, కాశీనాథ్, మాజీ సిడిసి అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కాలాలి రాజగౌడ్, మోత్కు మల్లేశం, ముత్యం ప్రవీణ్, వేమారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సందీప్, బాగా రెడ్డి , రాజా గౌడ్, గౌరీ శంకర్, సిద్ధిరాములు, చంటయ్య, సోమ నర్సింలు, సురేష్ గౌడ్, గొల్ల శ్రీను, శ్యామల మల్లారెడ్డి, నాగం శ్రీనివాస్, చెన్నయ్య,చౌరిగారి భాస్కర్, ఆరె రవీందర్, సందీప్, నాగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌ది రాక్షస పాలన

**ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటం ఖాయం : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**




**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి) :** తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖల మార్పును నిరసిస్తూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి రాక్షస పాలన ఎక్కడ చూడలేదని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు తిరగబడటం ఖాయం జోష్యం చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చెరుపవచ్చు కానీ... ప్రజల్లో మెదిలిన తెలంగాణ తల్లి రూపాన్ని మాత్రం చెరపలేరన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడ ఆవిష్కరించారని అంటున్నారు...? ఉమ్మడి జిల్లాకు సంబంధించి 02.06.2015 నాడు సంగారెడ్డి కలెక్టరేట్ లో అధికారికంగా అప్పటి మంత్రి హరీష్ రావు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఎన్నికలు వస్తే తెలంగాణ తల్లిని మూసే విధంగా రూపం ఉంది .. ఏప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ గెలుపు ఖాయం బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ, ఇప్పుడు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సకాల మర్యాదలతో గాంధీ భవన్‌కు పంపుతామన్నారు.

**తెలంగాణ విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లిగా మార్చింది : పట్నం మాణిక్యం :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లిలా మార్చిందని పట్నం మాణిక్యం దుయ్యాబట్టారు. సమైక్య పాలకుల కబంధహస్తాల్లో ఉన్న తెలంగాణను విముక్తి చేయడానికి కేసీఆర్ పదవిని తృణపాయంగా వదిలేసి తెలంగాణ సాధనకు కృషి చేశారని అది మర్చిపోవద్దన్నారు. భావితరాలకు , భవిష్యత్ తరాలకు తెలంగాణ తల్లి దేవతలగా కనిపించే విధంగా సీఎం కేసీఆర్ మేధావులను, కవులను, విద్యావంతులను సంప్రదించి తెలంగాణ తల్లిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఆర్. వెంకటేశ్వర్లు, నాగరాజ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మల్కాపూర్ శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణగౌడ్, చక్రపాణి, శ్రవణ్ రెడ్డి, విటల్, కోడూరు రమేష్, రామప్ప, శ్రీధర్ రెడ్డి, నందకిషోర్, విష్ణు, అశ్విన్, రాజు, కసిని శ్రీకాంత్, ఎర్రోళ్ల చిన్న, శ్రీకాంత్, రాజేందర్ నాయక్, మోహన్, షకీల్,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడం పట్ల ఆగ్రహం

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు గోదావరి



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి ):** తెలంగాణ తల్లి విగ్రహ రూప్ రేఖలు మార్చినంత మాత్రాన తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన బి ఆర్ఎస్ పార్టీని చెరిపేయడం సాధ్యం కాదని బి ఆర్ ఎస్ జిల్లా నాయకురాలు తిరనగిరి గోదావరి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పిలుపు మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రుణమాఫీ అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పూణమాఫీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. రైతు భరోసా ఏడాదికి 15000 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. గతంలో ప్రమాదవశాత్తు రైతు చనిపోతే వారం రోజుల్లో గత ప్రభుత్వం ఐదు లక్షలు భీమా చెల్లించేది అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీమా మాటే మరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక మహిళా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసుగు చెందారన్నారు. మార్పు కోసం చూస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరు చేయడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అన్నారు. కాంగ్రెస్ అభయహస్తం గుర్తు ను ప్రజలకు తెలపడానికి బతుకమ్మను తెలంగాణ తల్లి నుండి వేరు చేశారన్నారు. వెంటనే ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు దూదేకుల మౌలానా సాబ్, నాగుల గారి సుధాకర్ గౌడ్, వరిగుంతం నాగరాజు, కృష్ణ, మల్లేశం, రవి, గంధం కుమార్ యాదవ్, కర్రీ నారాయణ, పుష్పరాణి, నిర్మల సత్యమ్మ, యశోద, సామల సత్యమ్ము, పసుల యశోద, రాములు, శేఖర్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభు, శ్రీరాములు, మంగలి స్వరూప, మురాత్రి స్వరూప, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ



**నిజాంపేట్ డిసెంబర్ 10 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన దత్తు ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 27 వెల చెక్కును లబ్ధిదారునికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, బిఆర్ఎస్వి తాలూకా అధ్యక్షుడు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు అంజిరెడ్డి, రాజు, జ్ఞానేశ్వర్, పుట్టి కాశీరాం, మన్నె లింగం, దత్తు, అశోక్, శేఖర్, శివకుమార్ పాల్గొన్నారు.

# వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలి



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి ):** రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని నల్ల పోచమ్మ కాలనీలో సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పుట్టి ఉపాధ్యాయుల సంక్షేమమే పరమావధిగా పని చేస్తుందని ఉపాధ్యాయుల కోసం ఎన్నో జీవోలు సాధించిందని ,త్వరలోనే ఉమ్మడి సర్వీస్ రూల్స్ మెరుగైన పిఆర్సి ని సాధిస్తామని తెలిపారు. తమ సంఘ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఉపాధ్యాయునిగా 22 సంవత్సరాలు సేవలు అందించి తన ఫౌండేషన్ వి ఎం ఆర్ ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన విద్యాభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నారని తెలిపారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వంగ మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మ్యాడం వీరేందర్ దాసరి సురేష్ శిరిగే చంద్రశేఖర్ , వడ్ల సాయిలు, కొంగటి శ్రీనివాస్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్-అదాలత్‌ను విజయవంతం చేయాలి

## అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన చేదించాలి

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 10(జనంసాక్షి):** జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సమావేశం నిర్వహించారు. ఈ నెల1 నుండి 14 వరకు జరుగుతున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ పడేలా వారికి గైడ్ చేయాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన/ హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ పడవలసిందిగా సూచించారు. ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీ4సీ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, డీ4సీ ఇన్‌స్పెక్టర్ రవి, యస్.బి ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



**రాయి కోడ్ డిసెంబర్ 10 (జనం సాక్షి ) :** పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య కోరారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కింద 136 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ 1.36.15,776 విలువ గల చెక్కులతో పాటు 19 మంది లబ్ధిదారులకు రూ, 7.91 లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. హరులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాహశిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహాశీల్దార్ విజయ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ వినయ్, పిఏసిఎస్ చైర్మన్ నాగిశెట్టి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు , నాయకులు కేదారినాథ్ పాటిల్, ఏసప్ప, టి,నవీన్, ప్రభాకర్, ఎండి నజీర్, మహంకాళి, సతీష్ కులకర్ణి , రాజు గౌడ్,తోపాటు ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# యువత క్రీడలలో రాణించాలి

**తూప్రాన్ డిసెంబర్ 9( జనం సాక్షి):** యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి దిగడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కీడులకు ప్రాధాన్యతను ఇస్తుందని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుటకు వారి యొక్క క్రీడా నైపుణ్యాలను వెలికితీ తీసి రాష్ట్ర జాతీయ క్రీడాకారులగా తీర్చిదిద్ది దేశానికి ఎన్నో పథకాలను తీసుకు వచ్చేప్రయత్నంలో భాగంగా. పోటీలను తూప్రాన్ పురపాలక సంఘం పరిదిలో రెసిడెన్షియల్ బాయ్స్ హై స్కూల్ లో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో విజయలక్ష్మి ఎంఈఓ సత్యనారాయణ, 7వ వార్డు కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా శ్రీశైలం గౌడ్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

**తూప్రాన్ డిసెంబర్ 9 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించడం నిర్వహిస్తూ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ మల్లేష్ రాజిరెడ్డి రమేష్ సత్తార్ కృష్ణారెడ్డి నాయకులు పాల్గొన్నారు మనోహరాబాద్ మండలంలోని పోచారం గ్రామంలో జిల్లా టిఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్ పురం రవి ఉదయ్ రంజన్ గౌడ్ వెంకట్ గౌడ్ వి ఆర్ ఎస్ నాయకులు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాల్ అభిషేకం చేసి పూలమాలలు వేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ఎండగట్టారు



## వెల్దుర్తిలో ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు

**వెల్దుర్తి డిసెంబర్ 9 (జనం సాక్షి ) :** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద సోనియా గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందంటే అది కేవలం సోనియా గాంధీ సాహస నిర్ణయానికి ఒక ప్రతీకాని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా తెలంగాణ ప్రాంతం ఉన్నంతవరకు సోనియాగాంధీని ఎవరు మర్చిపోలేరని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి తో పాటు నరసింహారెడ్డి మైసయ్య మల్లేశం చారి తదితర మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలు

### మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10 (జనం సాక్షి):** గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఎంపీడీవో కృష్ణవేణి, మండల విద్యాధికారి సత్యనారాయణ రావు లతో కలిసి సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి గురువారం వరకు ( మూడు రోజులపాటు ) ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఎంపికైన వారిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. విద్యార్థుల క్రీడలు మరియు విద్యకు సంబంధించిన విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. మంగళవారం నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో రంగంపేట మొదటి స్థానం, అంసన్పల్లి రెండవ స్థానం సాధించగా, బాలికల విభాగంలో వరిగుంతం మొదటి స్థానం, రంగంపేట రెండో స్థానం సాధించారు. ఈ క్రీడా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆయా పాఠశాలల పీఈటీలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్-2024 ఆటల పోటీల ప్రారంభం



**జిన్నారం డిసెంబర్ 10(జనంసాక్షి ) :** గుమ్మడిదల మండల స్థాయి క్రీడలు ముఖ్యమంత్రి కప్పు-2024 క్రీడలకు సంబంధించి గుమ్మడిదల మండల స్థాయి క్రీడలు నేడు అనగా బుధవారం నుండి ప్రారంభింపబడును అని ఉదయం 9 గంటలకు (హేటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్) అనోరా పరిశ్రమ కు సంబంధించిన మైదానం అన్నారంలో క్రీడలు ప్రారంభింపబడును అని, క్రీడా పోటీలకు క్రీడాకారులు , ఇతరులందరు సకాలంలో హాజరుకావలెను,11వ తేదీన కబడ్డీ మరియు వాలీబాల్ (మహిళలు%ఓ%పురుషులు) కు 12వ తేదీన ఉదయము 9 గంటల నుంచి కోకో పోటీలు నిర్వహింపబడునుఅని గుమ్మడిదల మండల విస్తరణ అధికారిని ఉమాదేవి మంగళవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అనోరా పరిశ్రమ నిర్వాహకులు, పంచాయతీ సెక్రెటరీ సంగీత నాయక్ తదిరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

**జిన్నారం డిసెంబర్ 10(జనంసాక్షి)** జిన్నారం మండలం వావిలాల గ్రామంలో బి.ఆర్.స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టీ.ఆర్ మరియు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు పిలుపు మేరకు జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహనికి పాలభిషేకం చేసి పూల మాలవేయడం జరిగింది! ఈ సందర్భంగా బి.ఆర్.స్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న సచివాలయం లో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ కాదు సవతి తల్లి అని తెలిపారు!!అనంతరం తెలంగాణ తల్లికి కిరాభిషేకం చేశారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకున్నవారు లేకుండా పోయినారు, అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ మండల పార్టీ అధ్యక్షులు రాజేష్,మాణిక్ యాదవ్,రవీందర్,శివ రాజ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## 14న దొడ్డి కొమరయ్య కురుమ భవన ప్రారంభోత్సవం



**జోగిపేట, డిసెంబర్10( జనం సాక్షి):** హైదరాబాద్ లోని కోకాపేట ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన దొడ్డి కొమరయ్య భవనాన్ని ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు, షప్పర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు బూరగడ్డ నగేష్ కురుమ తెలిపారు. మంగళవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మల్లన్న కాలనీ మల్లికార్జున ఆలయం వద్ద కురుమ సంఘం సభ్యులతో కలిసి భవన ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూరగడ్డ నాగేష్ కురుమ మాట్లాడుతూ కురుమ యూత్ సభ్యుల సంక్షేమం కోసం కురుమ సంఘం భవనాన్ని సకల హంగులతో నిర్మించారన్నారు. చదువు కోసం వెళ్లిన కురుమ సభ్యులకు ఈ భవనంలో వసతి సదుపాయాలు కల్పిస్తారన్నారు. దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డితోపాట ముఖ్య అతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. అందోల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కురుమ సంఘం సభ్యులు ఈ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్, కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెం మల్లయ్య, జిల్లా బీసీ యూత్ అధ్యక్షులు గోరుగంటి రమేష్ కుమార్, బీసీ నియోజకవర్గ అధ్యక్షులు లాడే భాయి, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం

### జిల్లాలో నూతనంగా 11 గ్రామ పంచాయతీల ఏర్పాటు

### పంచాయతీల సంఖ్య 658కు పెంపు

### ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 10 (జనం సాక్షి ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు. ఒక పోలింగ్ కేంద్రాల్లో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రస్తుతం 647 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా ఏర్పాటైన మరో 11 గ్రామపంచాయతీ కలుపుకొని మొత్తం 658 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే భవనాలు, ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాలని , ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్లు లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేసిన ముసాయిదా దా పోలింగ్ స్టేషన్ లో జాబితా ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ తెలియజేయాలని జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించిన ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలను గ్రామపంచాయతీలో ముసాయిధి జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీలు 658 మొత్తం వార్డు లు.5718.కుగాను.5732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు42362, స్త్రీ ఓటర్లు 427739, ఇతరులు 52 మంది మొత్తం ఓటర్ లు 851420 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముసైదా ఓటర్ జాబితా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 12వ తేదీన అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశం లో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీ పరిష్కరించనున్న జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం 17వ తేదీన అన్ని మండలాలు గ్రామపంచాయతీలలో తుది జాబితా ప్రచురించనున్న తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి పి ఓ సాయిబాబా ,కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా ( మారక్సిస్ట్ ) అహ్మద్ మాణిక్ , ఇండియా నేషనల్ కాంగ్రెస్ షేక్ తాహెర్ పాషా , మహమ్మద్ యాకుబ్ ఆలీ , భారత రాష్ట్ర సమితి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూములు అమ్మి అదనంగా డబ్బులు వసూలు చేస్తే ఊరుకోం

### మోసం చేసే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 10 :** పేద రైతులకు భూములు అమ్మిన భూస్వాములు రిజిస్ట్రేషన్ చేయకుండా తిరిగి అదనంగా డబ్బులు వసూలు చేస్తే ఊరుకోమని, వారి పట్ల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలో సీపీఐ నాయకులు తహసీల్దార్ ను కలిసి పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏండ్ల క్రితం భూస్వాముల నుంచి పేద రైతులు కొనుగోలు చేసి సాదా బైనామా కాగితాలతో 80 సంవత్సరాల నుండి కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటూ జీవనం సాగుస్తున్నారని, ఆ రైతులకు నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కావడం లేదన్నారు. గతంలో సాదా కాగితాలు, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు అమాయకత్వంతో మోటేషన్ చేసుకోకపోవడం కారణంగా పేద రైతులకు కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని భూస్వాములను సంప్రదిస్తే భూస్వాములు, వారి కుటుంబ సభ్యులు రైతులకు పట్టాలు చేయకుండా అదనంగా డబ్బులు ఆశిస్తూ పేద రైతులకు పట్టాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి నిరుపేద రైతంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి ఆర్ఓఆర్ చట్టం తెస్తామని చెప్పిన హామీలను నెరవేర్చాలని, ఇలాంటి పేద రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, కామిడి సురేందర్ రెడ్డి, వంగపల్లి వెంకటయ్య, బొమ్మ రమేష్, కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.